# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 13-09-2025 పేజీలు : 9




## రైతుల అరిగోస పట్టించుకోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

మిగతా 2లో...

# హరీష్‌కు రాజకీయ మైలేజ్



మెదక్, సెప్టెంబర్ 12,
పడ్డవాడు ఎప్పుడూ చెడ్డవాడు కాదు.. పండ్లు ఉన్న చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయి.. ఆ విషయం మరోసారి నిరూపితమైంది. బీఆర్ఎస్ కు నడిపించేది కేసీఆర్.. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తండ్రిని, సోదరుడిని ఏమీ అనలేక మధ్యలో ఏ సంబంధం లేని హరీష్, సంతోష్ లను తన రాజకీయ చట్రంలో బంధించి బలి చేయాలనుకుంది కల్వకుంట్ల కవిత.. కానీ నీళ్లు ఏవో, పాలు ఏవో జనాలకు తెలుసు. అందుకే ఇప్పుడు జనాల్లో , సోషల్ మీడియాలో కవిత పలుచన అయిపోయింది.. హరీష్ రావుపై సానుభూతి పొంగిపొర్లుతోంది.బీఆర్ఎస్‌లో జరుగుతున్న పరిణామాలు ఇప్పుడు కొత్త దిశలోకి మళ్లుతున్నాయి. ముఖ్యంగా కల్వకుంట్ల కవితపై సస్పెన్షన్ తర్వాత ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఊహించని మలుపు తిప్పాయి. హరీష్ రావుపై ఆమె చేసిన ఆరోపణలు బూమరాంగ్ అయి, ఆయనకే అనుకూలంగా మారిన తీరు గమనించ దగ్గది.హరీష్ రావు రాష్ట్రంలోనే కాకుండా, తన నియోజక వర్గంలోనూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే ‘ట్రబుల్ షూటర్’గా స్థిరమైన ఇమేజ్ సంపాదించుకున్నారు. పంట నష్టాలు, ఉద్యోగ సమస్యలు, ఆరోగ్య సమస్యలు ఏవైనా ఆయన ముందుండి పరిష్కరించే తీరు ప్రజల విశ్వాసాన్ని బలపరిచింది. అలాంటి నాయకుడిపై ఆరోపణలు వచ్చినా ప్రజలు వాటిని నమ్మలేకపోయారు. ఈ నమ్మకం ఇప్పుడు హరీష్‌కు అతి పెద్ద బలంగా మారింది.కవిత చేసిన ఆరోపణలు కొత్తవి కావు. ఇంతకుముందు కూడా ఇలాంటివే వినిపించాయి. అందువల్ల ప్రజల దృష్టిలో ఇవి కొత్త వెలుగులు చూపించలేదు. అసలైన ప్రజా సమస్యలతో సంబంధం లేకుండా వ్యక్తిగత కక్షతో చేసిన వ్యాఖ్యలుగా ప్రజలు భావించడం వల్ల, అవి ప్రభావం చూపలేదు.ప్రజలు హరీష్ రావుకు సానుభూతి చూపడం వలన కవితకే నష్టం కలిగింది. “హరీష్ రావును ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?” అనే ప్రశ్న ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. ఫలితంగా కవితపై నమ్మకం తగ్గిపోగా, ఆమె రాజకీయంగా రక్షణాత్మక స్థితిలోకి వెళ్లిపోయారు.కవిత వ్యాఖ్యల తర్వాత హరీష్ రావు మరింత ప్రజా మద్దతు పొందారు. ఆయన పట్ల ఇప్పటికే ఉన్న సానుకూల దృక్పథం మరింత బలపడింది. రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నట్టుగా, ఈ సానుభూతి భవిష్యత్తులో ఆయనకు మరింత రాజకీయ బలం చేకూర్చే అవకాశం ఉంది.కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రతికూల ఫలితాన్నే ఇచ్చాయి. హరీష్ రావు ఇమేజ్ దెబ్బతినకపోగా, ఆయనకు ప్రజల్లో మరింత ఆదరణ, సానుభూతి పెరిగింది. ఈ పరిణామం బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలను స్పష్టంగా బయటపెట్టడమే కాకుండా, భవిష్యత్తు రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.



- మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సుస్పష్టం
- మేడారం జాతర అభివృద్ధిపై మంత్రుల రివ్యూ సమావేశం
- సమగ్రంగా సమీక్షించి.. సూచనలు అందజేసిన మంత్రులు

మిగతా 10లో...

ఆదివాసీ కోయ సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం సమ్మక్క, సారలమ్మ గద్దెలను

## అభివృద్ధి చేస్తాం

వరంగల్, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):
ఆసియా ఖండంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన సమ్మక్క, సారలమ్మ జాతరను మరింత విస్తృతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందు కదులుతుంది. ఆదివాసీ కోయ సంస్కృతి సంప్రదాయాలు, మనోభావాలకు అనుగుణంగా ఆధునీకరణను చేపడుతున్నామని రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.




## కేజీబీవి జూనియర్ కళాశాల భవనాన్ని ప్రారంభించిన ఐటి మంత్రి శ్రీధర్ బాబు

మిగతా 10లో...

# ఇండ్ల నిర్మాణంలో నిబంధనలు తప్పనిసరి పాటించాలి

**- ఎంపీడీవో శంకర్ నాయక్**



**పర్వతగిరి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తప్పనిసరిగానిబంధనలు ాటించాలని గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను శుక్రవారం రోజు ఆయనపరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ స్టేజ్ లెవెల్ వారిగా పూర్తిచేయాలని నిబంధనల మేరకు 400-600చదరపు అడుగుల వరకు ఉండేలా నిర్మించాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు. సిబ్బంది మేడిశెట్టి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు పథకం కోసం కాల్ సెంటర్ మరింత పారదర్శకంగా అమలు

**ఒక్క కాల్‌తో ఫిర్యాదు : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ ఇళ్ల పథకం మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. పేదవారి సొంతింటి కల సాకారం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా నిర్మాణలకు సంబందించి దశలవారిగా లబ్ధిదారులకు మొత్తం రూ.5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తుంది. ఈ క్రమంలో ఇల్లు నిర్మాణం సమయంలో పలు అంశాలకు సంబంధించి లబ్ధిదారుల్లో అనేక అనుమానాలు వస్తున్నాయని వీటికి సరైన సమాధానాలు చెప్పేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కాల్ సెంటర్ ఏర్పాటు చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. హిమాయత్ నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో దీన్ని ఏర్పాటు చేశారని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కాల్ సెంటర్‌ను ప్రారంభించారన్నారు. దీనికి 1800 599 5991 టోల్ ఫ్రీ నంబర్‌ను కేటాయించారని ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పని చేసే ఈ కాల్ సెంటర్ కి లబ్ధిదారులు, సామాన్య ప్రజల నుంచి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను సిబ్బంది తెలుసుకుని వాటిని నోట్ చేసుకుని సంబంధిత అధికారులకు పంపి పరిష్కారం అయ్యేలా చూస్తారన్నారు. అంతే కాకుండా లబ్ధిదారులే నేరుగా వెబ్ సైట్ లో వారి ఇంటి నిర్మణాలకు సంబందించిన ఫోటోలను అప్ లోడ్ చేసుకునే అవకాశాన్ని అలాగే వారి వివరాలను సమర్పిస్తే బిల్స్ స్టేటస్ ను తెలుసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించదన్నారు. అర్హులైన లబ్ధిదారులు వారి సొంత ఇంటి కలను నెరవేర్చుకునే క్రమం లో ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా మొదటి నుండి ప్రభుత్వం అనేక రకాలుగా చర్యలు తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పూర్తి పారదర్శకంగా అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.



# చర్చిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బేతెస్థ ప్రార్థన మందిరంలో గురువారం రోజు రాత్రి సమయంలో చర్చిపై గుర్తుతెలియని దుండగులు దాడి చేయడం జరిగిందనీ అదేవిధంగా చర్చి పక్కన ఉన్న పాస్టర్ చందు ఇంటిపై రాళ్లతో దాడి చేసి కేబుల్ సంబంధించిన డిష్ ధ్వంసం చేసి లైట్లు పగలగొట్టి భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందనీ ఇలాంటి పరిణామం కరెక్ట్ కాదని దీనిపైన పాస్టర్ల సంఘం నుండి తీవ్రంగా ఖండిస్తూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందనీ దీనిపైన అధికారులు స్పందించి దుండగులను గుర్తించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ చందు, మంథని ఫీల్డ్ ప్రెసిడెంట్ నల్లబూగా ఆదాము, బెగ్లూర్ పాస్టర్ గడ్డం ప్రకాష్, ఎనకపల్లి పాస్టర్ ఆకుల దయాకర్, సంఘ పెద్దలు లింగాల రామయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# కోతులవల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలి

**- ఫారెస్ట్ సిబ్బందికి మెమోరండం అందించిన సిపిఎం నాయకులు**

**వెంకటాపురం,సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో కోతుల సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శు క్రవారం సిపిఎం బృందం ఫారెస్ట్ కార్యాలయంలో సిబ్బందికి మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా గ్యానం వాసు మాట్లాడుతూ..మండల కేంద్రంలో కోతుల సమస్యతో గడిచిన మూడు సంవత్సరాల నుండి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,ఫారెస్ట్,పంచాయతీ అధికారులు ఎటువంటి చొరవ చూపలేదని ఆరోపించారు.ఉదయం ఐదు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు ప్రతి ఇంట్లో కోతుల బెడదతో బాధపడుతున్నారని,ఇంట్లో నిత్య అవసర వస్తువులకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు.సుదూర ప్రాంతాల నుండి కోతులను తీసుకొచ్చి మండల కేంద్రంలోని గ్రామ శివారులలో వదిలి వేయడం ద్వారా వందలాది కోతులు ఊర్లో స్వైర విహారం చేస్తున్నాయని,ఇళ్లల్లోకి చొరబడి ఇంట్లో ఉన్న సామాన్లని ధ్వంసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలు,రైతులు పెరట్లో కూరగాయలను పెంచుకుంటే కోతులు వాటిని ధ్వంసం చేస్తున్నాయని,కోతుల వలన ఆరోగ్యకరమైన ఆకుకూరలు కూరగాయలు లభించే పరిస్థితి లేదని అన్నారు.చిన్న,మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని అన్నారు.ప్రజలందరూ కోతుల సమస్యలు పరిష్కరించేంతవరకు ఐక్యమై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కోతుల సమస్యపై సిపిఎం పార్టీ దశల వారి పోరాటాలు నిర్వహిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కట్ల నరసింహాచారి,కోగిల మాణిక్యం,నాగేశ్వరరావు,కురసం మల్లయ్య,మీడియం నగేష్,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



# 15న ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడిని విజయవంతం చేయండి

**- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మడిపల్లి శ్యాంబాబు**

**-భూపాలపల్లి జిల్లా ఇన్చార్జిఅంబాల చంద్రమౌళి**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ విహెచ్ ఎస్ ఎంఎస్ పి అనుబంధ సంఘాల మండల కమిటీ సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేశారు.

ఈ సమావేశ ముఖ్య అతిథులుగా మడిపల్లి శ్యాంబాబు మాదిగ, అంబాల చంద్రమౌళి మాదిగలు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు వృద్ధులకు వితంతువులకు 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6000 వరకు పెన్షన్లు పెంచి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా దాటి వేసే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నిలదీయడానికి ఈనెల 15వ తేదీన మహాదేవపూర్ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మహాదేవపూర్ మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల నుండి వికలాంగులు వృద్ధులు వితంతువులు బీడీ గీత నేత నూతన పెన్షన్ దరులందరూ పెద్ద ఎత్తున ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్, వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి అరే ఎరుకల కేరళ సింగమల్లై బాషాల పరంగా నాయక్ పార్టీ స్థాపించా

**-వ్యవస్థాపక అధ్యక్షుడు ధరవాత్ సాంబనాయక్**

**-లంబాడి కులం ఒకటే..అందులో జాతులు 52**

**-ప్రపంచ దేశాలలో సున్నా ఒకటే...ఆ సున్నా మారితే ప్రతి ఒక్క వ్యవస్థ మారుతుంది**

**సంగెం,సెప్టెంబర్12(ప్రజాజ్యోతి):** లంబాడి ఆరె ఎరుకల కేరళ భాషల పదములను గ్రామపంచాయతీలలో తీర్మానం చేసి ఆమోదించారని,లంబాడి కులం ఒకటే..అందులో జాతులు52.జాతులు గ్రామాలలోని మండల జిల్లా రాష్ట్రాల వారిగా భారతదేశంలోని ప్రపంచవ్యాప్తంగా ఉన్నదని నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ధరవాత్ సాంబనాయక్ తెలిపారు.అదేవిధంగా ఎరుకల ఆరే కేరళ సింగమలై వారు కూడా గ్రామలలో ప్రపంచవ్యాప్తంగా ఉన్నారని తెలిపారు.ఈ ఐదు భాషాల పరంగా రాజకీయ పార్టీగా నాయక్ పార్టీ స్థాపించడం జరిగిందని అన్నారు.ప్రపంచ దేశాలలో సున్నా ఒకటే...ఆ సున్నా మారితే ప్రతి ఒక్క వ్యవస్థ మారుతుందని,ప్రపంచ దేశాలు అభివృద్ధి చెందుతాయని



తెలిపారు.ఈ భాషలపరంగా స్థానిక సంస్థల సర్పంచ్ ఎంపీటీసీ,జడ్పిటిసి తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా మండల గ్రామాల వారిగా తీర్మానం చేసి ఎన్నుకోవడం జరుగుతుందని ధరవాత్ సాంబనాయక్ తెలిపారు.

## "మోడీ జన్మదినం సందర్భంగా తరిగొప్పులలో సేవా పక్షం కార్యశాల సెప్టెంబర్ 17న మెగా రక్తదాన శిబిరం"

**తారీగొప్పుల సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండలంలో మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ గారి ఆధ్వర్యంలో స్థానిక భక్త మార్కండేయ దేవస్థానం వద్ద నరేంద్ర మోడీ గారి జన్మదినం వస్తున్న సందర్భంగా సేవాపక్షం కార్యక్రమానికి కార్యశాల నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవా పక్షం జిల్లా కో కన్వీనర్ ఈర్ల నవీన్ కుమార్ గారు విచ్చేసి వారు మాట్లాడుతూలిలి నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజులపాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలు మండల కేంద్రంలో,గ్రామాలలోనిర్వహించివిజయవంతంచేయాలనిసెప్టెంబర్ 17 నాడు జనగామ జిల్లా కేంద్రంలో నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని దాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.అదేవిధంగా ఈ రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రైతులు యూరియా లభించక అవస్థలు పడుతున్నారని,గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదని ఈ కాంగ్రెస్



ప్రభుత్వానికి ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఎలక్షన్లు నిర్వహించడం లేదని ఈ ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి లేదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎడలి రామ్ నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రాం రామాచారి, కొన్ని రాజు, మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీనివాస్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు మూడవత్ రాజు నాయక్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు రాజు యాదవ్, బూత్ అధ్యక్షులు జీల సతీష్ యాదవ్ , అనిల్ నాయక్ ,కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమశాఖ డైలీవేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

**- కలెక్టర్ సర్క్యూలర్ ప్రకారం జీతాలు చెల్లించాలి**

**- డైలివేజ్ వర్కర్స్ యూనియన్స్ జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ప్రారంభం**

**వెంకటాపురం,సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు,హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని డైలీవేజ్ వర్కర్స్ యూనియన్స్ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు నిరవధిక సమ్మెను ములుగు జిల్లా వెంకటాపురంమండలంలోని లక్ష్మీనగరం, చిరుతపల్లి హాస్టల్ ముందు శుక్రవారం సిపిఎం




ఆంక్షలు ఇప్పుడు ఆర్థిక శాఖ పేరుతో ప్రభుత్వం వేతనాలు తగ్గింపుకు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు.తక్షణమే పెండింగ్లో ఉన్న ఆరు నెలల వేతనాలను జిల్లా కలెక్టర్ గెజిట్ ఆధారంగా చెల్లించే విధంగా ట్రెజరీలకు మార్గదర్శకాలను విడుదల చేయాలని అన్నారు.మరణించిన డైలీ

మండల కార్యదర్శి గ్యానం వాసు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో నెంబర్ 64ను వెంటనే రద్దు చేయాలని,పాత పద్ధతిలోనే కలెక్టర్ సర్కులర్ ప్రకారం వేతనాలు చెల్లించాలని అన్నారు.ఏ ప్రభుత్వం అయినా వేతనాలు పెంచుతుందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు తగ్గించే విధంగా నిర్ణయాలు చేసి గిరిజన కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు.గత 30 సంవత్సరాలుగా లేని

వేజ్ వర్కర్ల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పోస్టు ఇవ్వాలని,10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ,అంత్యక్రియలు ఖర్చు యాభైవేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వారాంతపు సెలవులు,రెండు జతల యూనిఫామ్ బట్టలతోపాటు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభావతి,ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థలు కొత్త గ్రాంట్ ఇన్ ఎయిడ్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

స్వచ్ఛంద సంస్థలు కొత్త గ్రాంట్ ఇన్ ఎయిడ్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి డాక్టర్ బి విక్రమ్ కుమార్ తెలిపారు. సాంఘిక సంక్షేమ సేవలను మూడు సంవత్సరముల పాటు అందిస్తూ నమోదైన ఎన్జీవోల నుండి మాత్రమే తెలంగాణ సాంఘిక సంక్షేమ నిధి ఆర్థిక సహాయం పొందడం కోసం దరఖాస్తులను అందించాలన్నారు.సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో 22 సెప్టెంబర్ 2025 తేదీ నాటికి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో కోరారు.

# రోడ్ ఎక్కిన రైతన్న

**యూరియా సకాలంలో అందించకపోవడంతో నెక్కొండ లో ధర్నా**



**నెక్కొండ, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** రైతులకు యూరియా సకాలంలో అందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు, నెక్కొండ మార్కెట్ వద్ద ధర్నాకు దిగారు. యూరియా కోసం రోజుల తరబడి ఎదురుచూస్తున్నా సరఫరా జరగకపోవడంతో ఆగ్రహం చెందిన రైతులు ఈ ఆందోళన చేపట్టారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా కూడా రైతులకు సరిపడా యూరియా అందుబాటులోలేకపోవడంతో పంటలకు ఎరువులు వేయలేకపోతున్నారు. దీనివల్ల పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలామంది రైతులు పంటలు వేసి ఎరువుల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో, యూరియా కోసం నెక్కొండ మార్కెట్ యార్డుకు వచ్చిన రైతులు, అక్కడ నిల్వలు లేవని తెలియడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, వెంటనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.పలువురు రైతులు మాట్లాడుతూ, "యూరియా కోసం ప్రతిరోజు వస్తున్నాం. కానీ, అధికారులు రేపో మాపో అంటున్నారు. పంటలు దెబ్బతినే దశకు వచ్చాయి. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. రైతులు ధర్నా చేస్తున్నారని సమాచారం అందుకున్న పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. రోడ్డుపై రాస్తారోకో చేయకుండా రైతులకు నచ్చజెప్పారు. అనంతరం, వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ యూరియా నిల్వలు త్వరలోనే అందుబాటులోకి వస్తాయని రైతులకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న డిమాండ్ కు తగ్గట్టుగా సరఫరా లేదని, త్వరలోనే పంపిణీకి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ హామీతో రైతులు తమ ఆందోళనను తాత్కాలికంగా విరమించుకున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆందోళనలు తప్పవని రైతులు స్పష్టం చేశారు.

## తల్లి జ్ఞాపకార్థం విద్యార్థులకు డైరీలు అందజేత



**పర్వతగిరి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు డైరీలు పంపిణీ చేయడం జరిగింది. ఇదే పాఠశాలలో పనిచేస్తున్న కొడకండ్ల లలితాదేవి వారి తల్లి జ్ఞాపకార్థం విద్యార్థినీ, విద్యార్థులకు డైరీలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ లింగారెడ్డి హాజరై మాట్లాడుతూ పాఠశాలలో దాతల సహాయంతో విద్యార్థులకు అన్ని రకాలవసతులుకల్పించిపాఠశాలనుకార్పొరేట్ స్థాయిలో నడిపించినందుకు అభినందించారు. పర్వతగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ మాట్లాడుతూ డైరీలు విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మధ్య సంధానకర్తగా ఉంటాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో పాఠశాలను అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుభాషిని, రామస్వామి, నవీన్ కుమార్, ప్రసాద్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపిని భూస్థాపితం చేయాలి

**- ప్రజా సంఘాల విజ్ఞప్తి**



**పర్వతగిరి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం బిసి రిజర్వేషన్లను రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చి 42 శాతం బీసీ రిజర్వేషన్లతో తక్షణమే స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బిసి రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న బిజెపి పార్టీని బీసీలు భూస్థాపితం చేస్తారని రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఆమోదించకుండా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అడ్డుకోవడం బీసీల పట్ల వివక్షతకు నిదర్శనమని, ఏమాత్రం బిజెపి పార్టీకి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని డిమాండ్ చేశారు. తక్షణమే 42 శాతం బిసి రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రాష్ట్ర జనాభాలో 56% బీసీలు ఉంటే కేవలం 42 శాతం బీసీ రిజర్వేషన్లను తీర్మానించడం అన్యాయమని కనీసం 42 శాతం బి సి రిజర్వేషన్లను అమలు చేస్తారని అనుకుంటే కేంద్రంలో మోడీ ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గుచేటని అన్నారు. దేశంలో ఆరు శాతం కూడా లేని ఓసీలకు 10 శాతం రిజర్వేషన్లను ప్రకటించి అగ్రవర్ణ ఆదిపత్యాన్ని మోడీ ప్రభుత్వం చాటుకుంది ఇప్పటికైనా బీసీల పట్ల బిజెపి మోడీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రాజ్యాంగంలోని షెడ్యూలు తొమ్మిదిలో చేర్చి తమిళనాడు తరహాలో జనాభా అనుగుణంగా బీసీ రిజర్వేషన్లను ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికలు సరైన సమయంలో జరపకపోవడంతో గ్రామాలలో వార్డుల్లో సమస్యలు పేరుకుపోయి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్థానిక సంస్థలకు నిధులు కేటాయించకపోవడం తో ప్రత్యేక అధికారుల పాలనతో ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కావడంలేదని అన్నారు. ఇప్పటికైనా స్థానిక సంస్థలకు ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల బిసి నాయకులు రావుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# లంబాడిలా (ఎస్టీ) హెూదాను కాపాడాల్సిన బాధ్యత కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలదే


**-లంబాడిల పై అసత్య ప్రచారం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సోయం బాబురావు**

**-లంబాడిల పై బిఆర్ఎస్ బీజేపీల వైఖరి ఎటు వైపో**



**సంగెం,గీసుగొండ,సెప్టెంబర్12(ప్రజాజ్యోతి):** లంబాడిల పై అసత్య ప్రచారం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీజేపీ మాజీ ఎంపీ సోయం బాబురావుకు సరికాదని బంజారా నాయకులు తెలిపారు. శుక్రవారం రోజున రేవంత్ క్రియేటివ్ కాన్సెప్ట్స్ ఆధ్వర్యంలో బానోత్ రాఘవేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశానికి వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలంలోని కొమ్మాల(సూర్య తండా)లోని శ్రీలక్ష్మి నరసింహస్వామి మినీ ఫంక్షన్ హల్ నందు తెలంగాణలోని లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని సుప్రీం కోర్ట్ లో వేసిన పిటిషన్ పై ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా పరకాల నియోజకవర్గం స్థాయి బంజారానాయకులుబానోత్‌రాఘవేంద్ర మాట్లాడుతూ...బంజారా లంబాడిలు సింధు నాగరికత కాలం నుండే ఈ దేశ ములనివాసులు భారతదేశ స్వాతంత్రానికి ముందే గిరిజనులుగా గుర్తింపు పొందినమని తెలిపారు. 1871లో బ్రిటిష్ పాలకులు బంజారాలను క్రిమినల్ ట్రైబ్స్ జాబితాలో చేర్చారని,1931లో నిజాం రాజులు చేపట్టిన కులగణనలో బంజారా లంబాడిలను గిరిజనుల పట్టికలో చూపించారని తెలిపారు. అదే విధంగా కేలోత్ స్వామి మాట్లాడుతూ..1956లో ఆంధ్రప్రదేశ్ రాష్టం ఏర్పడినప్పుడు ఆంధ్ర ప్రాంతంలోని లంబాడిలు,సుగాలిలను భారత పార్లమెంట్ ఉభయసభల ఆమోదంతో షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ లిస్ట్ ఆర్డర్-1956 ప్రకారం గిరిజనులుగా గుర్తింపు పొంది గిరిజన జాబితాలో సీరియల్ నెంబర్ 19 గా చేర్చాబడ్డారని తెలిపారు. రేవంత్ రాథోడ్ మాట్లాడుతూ...ఒకే రాష్టంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన గిరిజన లంబాడిలను సుమారు 25 సంవత్సరాలు గిరిజన జాబితాలో చేర్చకపోవడానికి అప్పటి కాంగ్రెస్ పార్టీ లంబాడిలను ఘోరమైన అన్యాయం చేసిందని అన్నారు,1969లో కే చందా అధ్యక్షతన వేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్ట్ ఆధారంగా నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ నెత్రుత్వంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఉభయసభ ల ఆమోదంతో ద షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ (సవరణ) యాక్ట్ 1976 (యాక్ట్ 108 1976)తేదీ :సెప్టెంబర్ 19,1976 చట్టం చేసి తెలంగాణ ప్రాంతానికి చెందిన లంబాడిలను గిరిజన జాబితాలో క్రమసంఖ్య 29లో చేర్చారు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ గత శాసనసభ ఎన్నికల్లో లంబాడిల ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ తాను గద్దెనెక్కనని అనేక సభలలో ప్రకటించారు. కానీ 2017లో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతంలో హింసత్మక ఘటనకు పాల్పడిన సోయం బాబురావు,తెల్లం వెంకట్రావులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారు. వీరిద్దరూ లంబాడిలను గిరిజన జాబితా నుండి తొలగించాలని రిట్ ఫిటిషన్ దాఖాలు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ ఆదేశాల ప్రకారమే జరిగిందా..?దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లంబాడిలకు సమాధానం చెప్పాలన్నారు. దీని పై బిఆర్ ఎస్,బీజేపీ ల వైఖరి కూడా ఎటువైపో..? సమాధానం చెప్పాలి అని అన్నారు. బోడ హరి నాయక్ మాట్లాడుతూ..లంబాడిలా ఎస్టీ హెూదాను కాపాడవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలాదే అనిడిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలోబంజారానాయకులుభూక్యానిమ్మానాయక్,వంకుడోత్‌తిరుపతి,కేలోత్‌బిక్షపతి,బాధవత్‌కృష్ణ,బాధవత్‌మోతిలాల్,అంగోత్‌స్వామి,బాధవత్‌గణేష్,భూక్యాసీమాద్రినాయక్,రాజ్‌కుమార్,రమేష్,రాజెందర్,మల్లికార్జున్,మహేందర్,వేంకట్,రాములు,తదితరులు పాల్గొన్నారు.

# సౌర విద్యుత్ తో ఆర్థిక లబ్ది



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** సౌర విద్యుత్తు వినియోగంతో ఆర్థికంగా లబ్ది చేకూరుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్లో విద్యుత్ శాఖ ఇంజనీర్లకు సౌర విద్యుత్ ను విస్తృత పరచాలని గొప్ప ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి 'పిఎం - సూర్య ఘర్ : ముఫ్త్ బిజిలి యోజన' పైన రెండు రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమం చేపట్టారు. రూరల్ ఎలెక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ), జాతీయ విద్యుత్ శిక్షణా సంస్థ (ఎన్పిటీఐ), బెంగళూరు ఆధ్వర్యంలో డైరెక్టర్ వెంకట సుబ్బయ్య, విద్యుత్ శాఖ విశ్రాంత చీఫ్ ఇంజనీర్ దుర్గా ప్రసాద్ లు టిజి ఎన్పిడిసిఎల్ ఇంజనీర్లకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ కు ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం సౌర విద్యుత్తుకు చర్యలు తీసుకుంటున్నట్లుతెలిపారు. సౌర విద్యుత్ వినియోగంతో వినియోగదారులు ఆర్థికంగా లబ్ది పొందవచ్చునని తెలియజేశారు. ప్రస్తుతం జిల్లాలో కేవలం 317 సౌర విద్యుత్ నెట్ మీటర్ కనెక్షన్లు ఉన్నాయని, ఈ సంఖ్యను పెంచడానికి అధికారులు, ఇంజనీర్లు సిబ్బంది మరింతగా కృషి చేయాలన్నారు. సౌర విద్యుత్ ప్యానెల్లు ఏర్పాటు చేసుకొని తోటి వినియోగదారులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తికి వినియోగిస్తున్నటువంటి ఇంధన నిలువలు భవిష్యత్తులో కొరత ఏర్పడడంతో పాటు పర్యావరణం కాలుష్యం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ పరిస్థితుల్లో సౌర విద్యుత్ మాత్రమే ఏకైక ప్రత్యామ్నాయ వనరుగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పథకాన్ని సాధ్యమైనంత మేరకు ప్రజల్లోకి తీసుకెళ్లి, అవగాహన కల్పించడం , గృహ నిర్మాణాల పైనే సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఇంజనీర్లకు కలెక్టర్ సూచించారు. జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వేణు మాధవ్ మాట్లాడుతూ గృహ నిర్మాణాల పైన సౌర విద్యుత్ ప్యానెల్లు ఏర్పాటు చేసుకున్నట్లయితే ప్రభుత్వం నుండి 1 కిలో వాట్ కు 30వేల రూపాయలు, 2 కిలో వాట్లకు 60వేల రూపాయలు, 3 కిలో వాట్లకు 78వేల రూపాయలు సబ్సిడీ లభిస్తుందన్నారు. సుమారు 300 యూనిట్లు వినియోగించే వినియోగదారుడికి ఒక సంవత్సరంలో దాదాపు 20వేల రూపాయలు విద్యుత్ బిల్లుల రూపంలో డబ్బు మిగులుతుందని చెప్పారు. శిక్షణా తరగతులను అధికారులు, ఇంజనీర్లు సద్వినియోగం చేసుకొని సౌర విద్యుత్ చేపట్టే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఏ.ఓ జయరాజ్ , డీ.ఈ. టెక్నికల్ గణేష్ , ఘనపూర్ డీ.ఈ. రాంబాబు, జనగాం డీ.ఈ. లక్ష్మీ నారాయణ రెడ్డి, సబ్ డివిజన్ల ఏ.డీ.ఈ లు, సెక్షన్ ఏ.ఈ. లు, సబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## 14న సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ జట్ల ఎంపిక

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 12( ప్రజాజ్యోతి:** 35వ సబ్ జూనియర్ అంతర్ జిల్లాల పోటీలో పాల్గొనబోయే జిల్లా క్రీడాకారుల ఎంపిక పోటీలు ఈనెల 14వ తేదీన నిర్వహిస్తున్నట్లు జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపాణి అధ్యక్షులు వై కుమార్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి తోటకూరి గట్టయ్య యాదవ్ శుక్రవారం తెలిపారు. 14వ తేదీన ఉదయం 10 గంటలకు జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ఆవరణంలో ఎంపిక పోటీలు ప్రారంభమవుతాయని ఎంపిక పోటీల్లో 16 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండి 55 కేజీల బరువు కలిగిన క్రీడాకారులు మాత్రం పాల్గొనేందుకు అర్హులుగా పేర్కొన్నారు. జిల్లా జట్ల ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈనెల 25 నుండి 28 వరకు నిజామాబాదు లో జరిగే అంతర్ జిల్లాల పోటీలకు జిల్లా నుండి ప్రాతినిధ్యం కల్పించున్నట్టు తెలిపారు. అర్హత ఆసక్తి కల క్రీడాకారులు ఒరిజినల్ ఆధార్ కార్డు ఎస్ఎస్ఎస్సి మెమోతో హాజరుకావాలని ఈ క్రింద ఇచ్చిన మొబైల్ నెంబర్లు డాక్టర్ పి వెంకటేశ్వర్లు 9441636095,సుధాకర్9010255898నెంబర్లకు సంప్రదించవలసిందిగా కోరారు.

# రైతుల అరిగోస పట్టించుకోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**రైతన్నకు అండగా నిలబడ్డ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అక్రమ అరెస్టు**

**దయన్న అరెస్టును నిరసిస్తూ ఎదురు తిరిగిన రైతాంగం,**

**పై అధికారుల ఆదేశాల మేరకు ఎట్టకేలకు విడుదల చేసిన పోలీసులు**

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**




**రాయపర్తి సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై శుక్రవారం రైతన్నల సకాలంలో యూరియ బస్తాలను రైతులకు ఇవ్వడం లేదని కోరుతూ ధర్నా రాస్తా రోకో నిర్వహించారు. ధర్నాలో పాల్గొని ప్రభుత్వం వెంటనే రైతుల యూరియా కష్టాలు లేకుండా చేయాలని వారికి మద్దతుగా పాల్గోన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు సరిపడా ఎరువులవిక్రయాలు ,గోదాములలో నిలువ చేయలేక ఈ ప్రభుత్వం ఫెయిల్ అయింది అన్నారు.రేవంత్ రెడ్డి 420 దొంగ హామీలతో ప్రభుత్వంలోకి వచ్చి రైతులను అరిగోస పెడుతున్నాడు అనిగత నెల రోజుల నుండి 5 - 10 ఎకరాల రైతన్నలకు ఒకటి ,రెండు యూరియా బస్తాలు ఇస్తే పంటలను ఏవిధంగా పండిస్తారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలి అని డిమాండ్ చేశారు.ఇకనైనా రేవంత్ రెడ్డి ఆలోచించి రైతన్నలకు మేలు చేసే దిశగా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో కేసిఆర్ తెచ్చిన పథకాలను ఇంప్లిమెంట్ చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు.కేసిఆర్ రైతుల పక్షాన ఒక విజన్ ఉన్న గొప్ప నాయకుడు అన్నారు.కేసీఆర్ రైతులకు ముందస్తు ఆలోచన సరళితో సరిపడా ఎరువులను 6నెలల ముందే గోదాములలో నిలువ చేస్తుండే వాడని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు పక్షాన పనిచేసినటువంటి గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు.విద్యుత్ సరఫరాను బయటి రాష్ట్రాల నుండి కొనుగోలు చేసి రైతులకు 24 గంటల కరెంటును అందజేసిన మహానుభావుడు కేసీఆర్ అన్నారు.వరంగల్ జిల్లాలో రైతులు ఎరువుల కోసం అరిగోసలు పడుతుంటే పలుమార్లు కలెక్టర్లతో , వ్యవసాయ ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడి ఈ ఎరువుల కొరతను నియంత్రించండి. దయచేసి రైతులను ఇబ్బంది పెట్టకండి , సరిపడా ఎరువులను అందించాలని చాలాసార్లు మాట్లాడాను అయినా కూడా యూరియా రాకపోవటంతో రైతులు చేస్తున్న ధర్నాకి మద్దతుగా వస్తే అక్రమ అరెస్టులు చేస్తున్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు వరంగల్ జిల్లాలో రైతులకు సరిపడా ఎరువు బస్తాలను అందించే వరకు ఈ ఆందోళనలు ఆగవు అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులతో వారి ఇంటిని ముట్టడించి ధర్నా చేయడానికైన వెనకాడబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఐ వి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన అధికారులు




**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి సెప్టెంబర్ 12ః**
ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ మరియు డిఎం అండ్ హెచ్ ఓ, డ్యాప్కో సహాకారంతో కళా రంజని సందీప్ కళాబృందం ద్వారా చిన్నకోడేపాక గ్రామంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై కళా ప్రదర్శనలు నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి వ్యాధి నాలుగు కారణాల ద్వారా వస్తుందనిరక్షణ లేని సెక్స్,కలిషితమైన రక్తమార్పిడి,కలుషితమైన సూదులు, సిరంజిలు,తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉంటే గర్భంధాలిస్తే పుట్టపోయే బిడ్డకు వస్తుంది. హెచ్ఐవి అంటువ్యాధి కాదు ఈ నాలుగు కారణాల వల్ల మాత్రమే వస్తుందనిసుఖ వ్యాధులు ఉన్నోళ్లకు హెచ్ఐవి వ్యాధి వచ్చే అవకాశం పది రెట్లు ఎక్కువ, సుఖ వ్యాధులు ఉన్నోళ్లు డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలి. హెచ్ఐవి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి.యువకులు దీని పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి. తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉంటే ఆమె గర్భం దాలుస్తే పుట్టబోయే బిడ్డను కాపాడడానికి మందులు ఉన్నాయి. కావున పుట్టబోయే బిడ్డను కాపాడవచ్చు కనుక గర్భం దాల్చిన ప్రతి తల్లి హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలి. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను హింసించకుండా ప్రేమ ఆప్యాయతలు చూపిస్తే వారు ఎక్కువ కాలం జీవించడానికి అ వ కా శ ం వ ు ు ం ద ని కళాకారులు,పాటల ద్వారా, పల్లె సుద్దుల ద్వారా నాటకాల ద్వారా తెలియజేశారు, ఉచిత హెల్ప్ లైన్ నెంబర్ 1097 గూర్చి అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో డాప్కో డిపిఎం, స్వప్న మాధురి %×జుజ% కౌన్సిలర్ మారి సంస్థ సాధనందం మరియు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో పాంప్లెన్స్, పోస్టర్స్ రక్త పరీక్షలు నిర్వహించారు. కళాకారులు. పోలేపాక సందీప్, జన్నె యుగేందర్,కరుణాకర్, లక్ష్మణ్,, రజిని, పాల్గొన్నారులో జరిగే అంతర్ జిల్లాల పోటీలకు జిల్లా నుండి ప్రాతినిధ్యం కల్పించున్నట్టు తెలిపారు. అర్హత ఆసక్తి కల క్రీడాకారులు ఒరిజినల్ ఆధార్ కార్డు ఎస్ఎస్సి మెమోతో హాజరుకావాలని ఈ క్రింద ఇచ్చిన మొబైల్ నెంబర్లు డాక్టర్ పి వెంకటేశ్వర్లు 9441636095, సుధాకర్ 9010255898 నెంబర్లకు సంప్రదించవలసిందిగా కోరారు.

## అట్టహాసంగా ప్రారంభమైన కేరళ అర్బన్ కాన్ క్లేవ్- 2025 సదస్సు

**కేరళ రాష్ట్ర మంత్రులతో కలిసి పాల్గొన్న నగర మేయర్**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):**
కేరళ అర్బన్ పాలసీ 2025-50 లో భాగంగా "ఆకాంక్షించే నగరాలు-అభివృద్ధి చెందుతున్న సమాజాలు" అనే అంశంపై కేరళ రాష్ట్రం తొలిసారి అర్బన్ కాన్ క్లేవ్ - 2025 పేరుతో ఏర్పాటు చేసిన సదస్సు శుక్రవారం కొచ్చి లోని బోల్గట్టిలోని గ్రాండ్ హయత్ లో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేరళ రాష్ట్ర పరిశ్రమలు న్యాయశాఖ మంత్రి రాజీవ్, కేరళ స్థానిక సుపరిపాలన సంస్థలు, ఎక్సైజ్ శాఖ మంత్రి రాజేష్, కేరళ ఆర్థిక శాఖ మంత్రి కే. ఎన్.బాలగోపాల్ లతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. సదస్సు రెండవ రోజు శనివారం నాడు నిర్వహించే కార్యక్రమంలో మేయర్ నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించనున్నారు.

## వైష్ణవి పాఠశాలలో హిందీ దివస్ కార్యక్రమం



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :**
దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 14 న హిందీ భాషా దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంలో సెప్టెంబర్ 14న ఆదివారం రావడం వలన విద్యార్థులకు సెలవు దినం కావడంతో వైష్ణవి పాఠశాల యాజమాన్యం శుక్రవారం పాఠశాలలో హిందీ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్రనాథ్ మాట్లాడుతూ మన జాతీయ భాష హిందీ ప్రస్తుత కాలంలో హిందీ నేర్చుకోవడం చాలా అవసరం అని అధికారిక భాషగా హిందీ దేవా నాగరికల్పి నుంచి రూపొందించబడిందని విద్యార్థులకు తెలియజేస్తూ హిందీ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల హిందీ బోధన ఉపాధ్యాయులు విద్యార్థులకు హిందీ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైష్ణవి స్కూల్ యాజమాన్యం శ్రీవిద్య, శ్రీధర్, ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, డీన్ సంతోష్, సి ఇంచార్జ్ సాధన మేడం పాల్గొనడం జరిగింది.

## శభాష్ టేకుమట్ల పోలీస్



**టేకుమట్ల సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి న్యూస్ః**
భూపాలపల్లి జిల్లా టేకుమట్లమండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో మానేరు వాగులో ఇసుక నింపడానికి వెళ్లిన ఏడుగురు కూలీలు మరియు 9 ట్రాక్టర్లుఅకస్మాత్తుగా పై నుండి వచ్చిన వరద ఉధృతిలోచిక్కుకున్నారు.అట్టి సమాచారం అందుకున్న పోలీస్ శాఖ వెంటనే స్పందించి గ్రామస్తులసహాయంతో వరదలో చిక్కుకున్న ఏడుగురు వ్యక్తులను తాడు సహాయంతో బయటికితీసుకురావడం జరిగింది.వరద ఉధృతి పెరుగుతున్న కూడా ప్రాణాలను లెక్కచేయకుండా రోప్ సహాయంతో ఏడుగురు కూలీలు చిక్కుకున్న స్థలంలోకి వెళ్లి వారిని కాపాడిన పోలీస్ మహేందర్,హెచ్ సి సతీష్ లను జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.అశోక్ కుమార్, ఆర్డీవో ఆర్.రవి మరియు చిట్యాల సీఐ డి.మల్లేశ్ లు శాలువతో సత్కరించి అభినందించారు.ఇట్టి రెస్క్యూ ఆపరేషన్ జిల్లా ఎస్పి కిరణ్ కారె, ఐపీఎస్ ఆదేశాలతో వేగంగా చేపట్టిన డీస్పీ సంపత్ రావు,చిట్యాల సీఐ మల్లేశ్,ఎస్సై లు సుధాకర్,శ్రవణ్ లను పోలీస్ సిబ్బంది,రమేష్ హెచ్ సి,సందీప్ లను గర్మిళ్ళపల్లి గ్రామస్తులు మరియు వరదలో నుండి బయటికి వచ్చిన వారు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వచ్ఛంద సంస్థలు కొత్త గ్రాంట్ ఇన్ ఎయిడ్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :**
స్వచ్ఛంద సంస్థలు కొత్త గ్రాంట్ ఇన్ ఎయిడ్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి డాక్టర్ బి. విక్రమ్ కుమార్ తెలిపారు. సాంఘిక సంక్షేమ సేవలను మూడు సంవత్సరముల పాటు అందిస్తూ నమోదైన ఎన్జీవోల నుండి మాత్రమే తెలంగాణ సాంఘిక సంక్షేమ నిధి ఆర్థిక సహాయం పొందడం కోసం దరఖాస్తులను అందించాలన్నారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో 22 సెప్టెంబర్ 2025 తేదీ నాటికి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో కోరారు.

# మెడికవర్ హాస్పిటల్ లో అత్యాధునిక రిహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభం

**- ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని మెడికవర్ హాస్పిటల్ లో అత్యాధునిక రిహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ఆధునిక సౌకర్యాలు వరంగల్‌లో అందుబాటులో ఉండటం వల్ల, ఇకపై పేషెంట్లు మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన రిహాబిలిటేషన్ సేవలు పొందగలరని పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే పేషెంట్లను పరామర్శించి, మెడికవర్ వైద్యులు అందిస్తున్న అంకితభావ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా రిహాబిలిటేషన్ సెంటర్ హెడ్ నమ్రత మాట్లాడుతూ వరంగల్ ప్రజలకు ప్రపంచ స్థాయి రిహాబిలిటేషన్ సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. నగరంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన చికిత్స అందించాలనే లక్ష్యంతో మెడికవర్ హాస్పిటల్ ఈ రిహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించిందని అన్నారు. డాక్టర్ షఫీ (కార్డియాలజిస్ట్), డాక్టర్ కస్తూరి ప్రమీల (గైనకాలజిస్ట్), డాక్టర్ దీపక్ (క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్) లు మాట్లాడుతూ, సెంటర్‌లో లభ్యమయ్యే ఆధునిక ఫిజియోథెరపీ, కార్డియాక్ కేర్, న్యూరో కేర్, పోస్ట్-సర్జికల్ కేర్ వంటి సౌకర్యాల వివరాలు తెలిపారు. ఈసెంటర్‌లోనుభవజ్ఞులైనవైద్యులు,ఫిజియోథెరపిస్టులు , 24 గంటల నర్సింగ్ సేవలు లభిస్తాయి. కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, న్యూరాలజీ మరియు న్యూరోసర్జరీ, పుల్మనాలజీ, యూరాలజీ, పీడియాట్రిక్స్, ఆంకాలజీ, ప్యాలియేటివ్ కేర్ వంటి విభాగాల్లో రిహాబిలిటేషన్ ప్రాధాన్యతను వైద్యులు వివరించారు. ఈ సేవలు రోగుల రికవరీని వేగవంతం చేయడమే కాకుండా, వారిజీవన ప్రమాణాలను మెరుగుపరచడానికీ దోహదపడతాయి. అదనంగా, మెడికవర్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ హోం హెల్త్‌కేర్ సేవలను కూడా ప్రారంభించింది. దీని ద్వారా పేషెంట్లు తమ ఇళ్లలోనే ల్యాబ్ సేవలు, ఫిజియోథెరపీ, నర్సింగ్, డాక్టర్ కన్సల్టేషన్‌లను పొందవచ్చని అన్నారు.

# ఘనంగా ఓరియంటల్ ఇన్సూరెన్స్ 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ బీమా సంస్థల్లో ఒకటైన ఓరియంటల్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ 79 వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా నగరంలోని ములుగు రోడ్డులో గల ఓరియంటల్ ఇన్సూరెన్స్ హనుమకొండ బ్రాంచ్ కార్యాలయంలో శుక్రవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గత 7 దశాబ్దాలుగా భారతదేశంలో భీమా రంగంలో సేవలందిస్తూ పాలసీదారుల మన్ననలను పొందుతున్న ఓరియంటల్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ 79వ వసంతంలోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందని అన్నారు. ఇన్ని సంవత్సరాల సుదీర్ఘ విజయ ప్రయాణానికి కారణమైన సహ ఉద్యోగులకు, ఏజెంట్లకు, పాలసీదారులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారాన్ని అందిస్తూ కంపెనీ ఎదుగుదలలో పాలుపంచుకోవాలని కస్టమర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బ్యాచ్ మేనేజర్ కొల్లూరు రాజు తోపాటు అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ భార్గవ్, ఆఫీసర్ శ్రీనివాస్, క్యాషియర్ రాజేంద్రప్రసాద్, కార్యాలయ సిబ్బంది, 50 మంది ఏజెంట్లు మరియు పాలసీదారులు పాల్గొన్నారు.

# పాలెం ప్రాజెక్ట్ నీటి కాలువను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**- ప్రాజెక్ట్ కాలువ నీటిని మళ్లిస్తే వెయ్యి ఎకరాల సాగుకు ఉపయోగం**



**వాజేడు, సెప్టెంబర్ 12, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని ఆరుగుంటపల్లి గ్రామ ఆయకట్టు పరిధిలోగల పాలెం ప్రాజెక్ట్ నీటి కాలువను కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలోని పాలెం వాగు ప్రాజెక్ట్ కాలువ నీటిని వాజేడు మండలంలోని ఆరుగుంటపల్లి గ్రామ ఆయకట్టు పరిధిలోగల కొత్త చెరువులోకి కాలువ ద్వారా నీటిని మళ్లిస్తే మూడు గ్రామాల గిరిజన రైతులకు సుమారు 1000 ఎకరాల భూమికి పంట సాగుకు నీరు ఉపయోగపడుతుందని, రైతుల కొరకు నీటిని మళ్లించడానికి ప్రభుత్వం నుండి కోటి రూపాయలు మంజూరు చేయించడానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్తామని, మూడు గిరిజన గ్రామాల రైతులకు ఈ కాలువ నీటి ద్వారా రైతుల పంటలకు నష్టం కలగకుండా కాపాడవచ్చని, అధికారులు దీనిపై దృష్టి సారిస్తే తక్కువ మొత్తంతో ఎక్కువ మంది రైతులకు పంటలను సాగు చేసుకునేలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీరాముల రమేష్, రైతులు పశువుల లక్ష్మణ్, చిట్టెం గాంధీ, కోరం నర్సయ్య, తుమ్మ చందర్రావు, తుమ్మ వేణు, చింత శ్రీరాములు, రైతులు, తదితరులు ఉన్నారు.

# ఓడేడు మానేరు బ్రిడ్జి నిర్మాణం ప్రజల కలగానే మిగిలిపోతుంది

**సిపిఐ ఎంఎల్ జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్**



**టేకుమట్ల సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి న్యూస్:** జయశంకర్‌భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమిళ్ళపల్లి,పెద్దపెల్లి జిల్లా మహాముత్తారం మండలం ఓడేడు గ్రామం మధ్యలో ఉన్న మానేరువాగు ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే రెండు జిల్లాల ప్రజలుఅటుపోవాలన్నాఇటురావాలన్నాప్రాణాలనుఅరిచేతులపెట్టుకోవాల్సిందే శుక్రవారం ఓడేడు,గర్మిళ్లపల్లి మధ్యలో ఉన్నటువంటి మానేరువాగువిస్తృతంగా రావడంతోఇంద్రమ్మ ఇండ్లకుఇసుకతరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు అందులోనే ఉండిపోయినవి 2016 సంవత్సరంలో 49 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం సరిపడే బడ్జెట్ లేక పాలకుల నిర్లక్ష్యం మూలంగా మధ్యలోనే ఆగిపోయినదిరెండుజిల్లాలప్రజలురాకపోకలుఇబ్బందులుపడుతున్నారు.ప్రతి వర్షాకాల సీజన్లోప్రాణాలుఅరచేతిలోపెట్టుకొనిపోవాల్సిందే ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందంగా బ్రిడ్జి నిర్మాణ పనులుప్రారంభించకుండా ఉన్నాయి.ఇప్పటికైనా రెండు జిల్లాల పాలకులు స్పందించి ఎక్కువ మొత్తంలో బడ్జెట్ కేటాయించి బ్రిడ్జి పనులు ప్రారంభించి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నాం.జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే ప్రభుత్వానికి నివేదిక పంపి బ్రిడ్జి పనులు ప్రారంభించే..దిశగా ప్రజల కోరికను నెరవేర్చాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలనిఅన్నారు. వారి వెంట రాజు పాల్గొన్నారు.

# రెవెన్యూ గ్రామ ప్లాన్ ఆఫీసర్లు బాధ్యతలు చేపట్టారు



**పర్వతగిరి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలంలోని 13 రెవెన్యూ గ్రామాలకు గ్రామ ప్లాన్ ఆఫీసర్లు (జిపిఓ) శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వడ్లకొండకు ఎల్ వెంకటయ్య, బూర్గు మల్లకు అనిల్, చింత నెక్కొండ మొయినుద్దీన్ ఖాన్, ఏనుగల్లు 1 రమేష్, ఏనుగల్లు 2 శ్రీరాములు, గోపనపల్లి అరుణ, కల్లెడ నరసయ్య, కొంకపాకకు ఎల్లయ్య, పర్వతగిరి 1 స్నేహలత, పర్వతగిరి 2 రమేష్, తురకల సోమవారం కు సారంగపాణి, అన్నారంకు రాజు, చౌట పెల్లికి యాకయ్య లు బాధ్యతలు నిర్వహిస్తారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కొయ్యడ లక్ష్మి ప్రభాకర్



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 12( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లిమండల కేంద్రానికి చెందిన మరికుకాల వసంత బోన్ క్యాన్సర్ తో మరణించగా వారి కుటుంబాన్ని మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొయ్యడ లక్ష్మి ప్రభాకర్ శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందించి వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాల తోడుంటానని వారి పిల్లల చదువుకు తన వంతు సహాయ సహకరాలు అందిస్తానని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించాలని భగవంతున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మినుముల వెంకట్ రెడ్డి, కందుల అనిల్ కుమార్, మరికుకాల సారయ్య, శ్రీనివాస్, ఇస్తారీ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ పునరుద్ధరణ

### - జీవో జారీ చేసిన ప్రభుత్వం

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ (స్టేట్ లెవెల్ )ను పునరుద్ధరిస్తూ జీవో జారీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని వరంగల్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ అన్నారు.



ఈ కౌన్సిల్ ద్వారా ఉద్యోగులు అధికారుల మధ్య నేరుగా చర్చలు జరిగి వారి సమస్యలు, విధి విధానాలు, పని ఒత్తిడి వంటి అంశాలు ప్రభుత్వం దృష్టికి నేరుగా చేరుతాయని వారన్నారు. ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా పని చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఇంతకాలం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయకపోవడం కారణంగా ఉద్యోగులు వారి కావాల్సిన రాయితీలను ప్రభుత్వానికి నేరుగా చేరలేదని వారు పేర్కొన్నారు. ఉద్యోగులకు అనుకూల నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి, మంత్రివర్గానికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ జీవో విడుదలలో విజయాన్ని సాధించిన రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాస్ రావు టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఏ ముజీబ్ హుస్సేన్ లకు జిల్లా పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే టిఎన్జీవో, టీజీవో కొన్ని ఉపాధ్యాయ సంఘాలకు శాశ్వత గుర్తింపు ఇవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

## స్మశానవాటికలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### - 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్

### - పుల్లాయికుంట స్మశానవాటిక అభివృద్ధి పనుల పరిశీలిన

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** డివిజన్ పరిధిలో గల స్మశాన వాటికలలో ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పేర్కొన్నారు. శుక్రవారం రంగశాయిపేట పరిధి పుల్లాయికుంట స్మశాన వాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మశాన వాటికలో జిడబ్ల్యూఎంసి నిధుల ద్వారా మృతదేహాలను ఖననం చేయడానికి కొత్తగా నాలుగు ఓపెన్ బర్నింగ్ ప్లాట్ ఫారంలను ఏర్పాటు చేయిస్తున్నామని అన్నారు. ప్రజలు కాళ్లు కడుక్కోవడానికి, స్నానాలు చేయడానికి స్మశాన వాటిక మెయిన్ గేటు ప్రక్కన 10 నల్లాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రంగశాయిపేట లోని మద్దెలకుంట స్మశాన వాటిక, ఆరెకటిక స్మశాన వాటిక లకు కూడా నిధులు మంజూరు అయ్యాయని త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. పుల్లాయకుంట, మద్దెలకుంట, సగర, రజక స్మశాన వాటిక లలో కొత్తగా అంతర్గత సిసి రోడ్లను వేయడానికి ఎస్టిమేట్లు సిద్ధం చేయిస్తున్నామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్మశాన వాటికల అభివృద్ధి పనులకు జి డబ్ల్యు ఎం సి ద్వారా నిధులను మంజూరు చేయించిన రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ మురళీధర్ రావు, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి లకు గుండు చందన పూర్ణచందర్ ధన్యవాదాలు తెలిపారు.

## విధుల్లో జాయిన్ అయిన నూతన జిపిఓ లు

**వరంగల్ జిల్లా సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):** హన్మకొండ జిల్లా దామెర మండలం తహాశీల్దార్ కార్యాలయంలో కొత్తగా విధుల్లో జాయిన్ అయిన నూతన జి పి ఓ లు తహాశీల్దార్ ని కలిసి విధుల్లోకి చేరారు



దామెర జిపిఓగా సురేష్ ల్యాదేళ్ల జిపిఓ గా భీష్మ పసర గొండ జి పి ఓ గా సంతోష్ ఒగ్లాపూర్ జి పి ఓ గా హరి ప్రసాద్ ఊరుగొండ జి పి ఓ గా విజేందర్ ముస్త్యాల పల్లి జి పి ఓ గా చంద్ర మోహన్పులుకుర్తి జి పి ఓ గా ప్రశాంత్ లు మొత్తం 8 మందికి ఏడుగురు రిపోర్ట్ చేశారు.

# ఏ'దయ' యూరియా

**-ఉమ్మడి రేగొండ మండల వ్యాప్తంగా యూరియా కోసం రైతుల ఎదురుచూపులు**

**-క్యూలైన్ లలో వృద్ధులు,చంటి బిడ్డల తల్లులు-అగమ్య గోచరంగా అన్నదాతల పరిస్థితి**

**-ఓ రోజు కూపన్ల జారీ.. మరో రోజు యూరియా**






**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 12:** ప్రభుత్వ నిర్లక్ష్యం అధికారుల ఆలసత్వం రైతులకు అందాల్సిన యూరియా సకాలంలో పంట చేలకు అందించలేక పంటలు నష్టపోతున్నామనిరైతులుఆందోళనచెందుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత రోజు రోజుకూ తీవ్రం కావడంతో రైతులు,మహిళలు,వృద్ధులు,చంటి బిడ్డల తల్లులు ఉదయం నుంచి యూరియా సెంటర్ల వద్ద బారులు తీరుతున్నారు.ఉమ్మడి రేగొండ, కొత్తపల్లి గోరి మండలాల్లో సొసైటీల,మన గ్రోమోర్ ద్వారా ఆగ్రో సెంటర్లకు సరఫరా చేస్తూ,సొసైటీ ల నుంచి గత కొన్ని రోజుల నుంచి వ్యవసాయ అధికారులు రోజు కొంత యూరియా గ్రామాల వారీగా అందజేస్తున్నారు.ఒక్కొక్క గ్రామ క్లస్టర్ పరిధి గ్రామాలకు ఓ రోజు కూపన్లు ఓ రోజు యూరియా అందజేయడం వంటి కార్యక్రమాలు వ్యవసాయ అధికారులు సొసైటీ డైరెక్టర్లు పంపిణీ చేస్తున్నారు.యూరియా కొరత ఉమ్మడి మండల వ్యాప్తంగా ఉండడంతో రైతులు,మహిళలు,ఇంటి వద్ద ఉన్న చంటి బిడ్డల తల్లులు,వృద్ధులు,యువతి యువకులు సైతం ఉదయం నుంచే యూరియా సరఫరా చేస్తున్న కేంద్రాల వద్దకు బైకులపై తరలిరావడంతో సినిమా హాళ్లను, బైక్ స్టాండ్లను మరిపిస్తున్న దృశ్యాలు,సంఘటనలు రోజు మండల కేంద్రాలలో కనపడుతున్నాయి.ఏ రైతును అడిగిన తాము ఇంతకాలం పెట్టిన పెట్టుబడి,పంటలకు యూరియా సకాలంలో వాడకపోతే తాము పూర్తిగా నష్టపోతామని,కుటుంబ సభ్యులు సైతం క్యూ లైన్లు కడుతున్న యూరియా అందని పరిస్థితి నెలకొందన్నారు.రేగొండలో శుక్రవారం సుమారు 500 మంది రైతులు క్యూ లైన్లు కట్టడం కనిపించింది,12 టన్నుల యూరియా రావడంతో వ్యవసాయ అధికారులు కూపన్లను రైతులకు అందజేశారు.మధ్యాహ్నం వరకు టోకెన్లు తీసుకుంటున్న నేపథ్యంలో వందలాదిగా రైతులు క్యూ కట్టారు.రోజువారిగా సొసైటీలకు 400 చొప్పున యూరియా బస్తాలు పంపిణీ జరుగుతున్న సరియైన యూరియా అందలేకపోవడంతో రైతుల తీవ్ర అసహనానికి గురవుతున్న సందర్భాలు ఉన్నాయి.ఒక్కో సొసైటీ వద్ద కు 500 నుంచి 800 వరకు రైతులు తరలిరావడంతో సినిమా హాల్లను తలపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో రైతులు అధికారులతో గొడవలు పడకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసిన అక్కడక్కడ గొడవలు జరుగుతున్న సంఘటనలు కూడా తలెత్తుతున్నాయి.యూరియా కొరత రోజు రోజు అధికం కావడంతో రైతులు ప్రభుత్వంపై మండిపడుతున్నారు.యూరియా కొరత వెంటనే ప్రభుత్వం తీర్చేలా అధికారులు స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు.కొరత తీరకుండా మందు జాగ్రత్తగా క్లస్టర్ గ్రామాలగా ఎంపిక చేసి ఒకరోజు కూపన్లు మరో రోజు యూరియా బస్తాలను,అది కూడా ఒక బస్తా ఇచ్చి చేతులు దులుపుకుంటూ ఉండడంతో రైతులు భగ్గుమంటున్న దృశ్యాలు మండలం లో కనిపిస్తున్నాయి.ఇటీవల క్లస్టర్ గ్రామాలుగా గుర్తించిన రేగొండ,కొత్తపల్లి గోరి వ్యవసాయ అధికారులు రోజువారిగా ఆయా గ్రామాల్లోని రైతులకు పంపిణీ చేస్తున్న సంఘటనలు ఉన్నాయి.మండలంలోని బాలయ్య పల్లె,విజయ పల్లెల ఆదివారం నుంచి 400 బస్తాలకు గాను వ్యవసాయ అధికారి ఆదేశంతో ఏఈఓ లతో కూపన్లు జారీ చేయడం కార్యక్రమాన్ని చేపట్టారు. దానితో బాలయ్యపల్లె,విజ్జయ్య పల్లె రైతులు తరలివచ్చి క్యూలు కట్టి మరీ కూపన్లు తీసుకోవడం జరిగింది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు రైతులకు సరిపడేలా యూరియా సరఫరా చేసీ పంటలు ఆదుకోవాలని ఉమ్మడి మండల గ్రామాల్లోని రైతులు కోరుతుండగా,యూరియా పంపిణీ కేంద్రాలకు తరలివచ్చిన జూబ్లీ నగర్ మాజీ సర్పంచి బిక్య నాయక్ రైతుల బాధలను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకునేది పోయి మరింత అప్పుల ఊబిలోకి రైతులను తోస్తుందని,రైతులకు కావాల్సిన యూరియా అందించి ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని అన్నారు.మహిళా రైతులు బండ సౌందర్య,అంబోత్ కళ్యాణి, శ్రీపతి బిక్షపతి లు ప్రభుత్వ ధోరణి పట్ల తీవ్రంగా మండిపడ్డారు.గత పది ఏళ్లలో చూడని అభివృద్ధిని తాము ఇప్పుడు చూస్తున్నామని ప్రభుత్వాన్ని వారు ఎద్దేవా చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా అందించలేక రైతులను కించపరిచే విధంగా మాట్లాడడం పట్ల తీవ్రంగా మండిపడుతున్న సంఘటనలు కనబడుతున్నాయి. మార్పు మార్పుని కోరుకుంటే దేశానికి అన్నం పెట్టే రైతుకు నరకం కనపడుతుందని పలువురు రైతులు కన్నీటి పర్యంతం చెందుతున్న సంఘటనలు కనబడుతున్న అధికారులు పాలకులు స్పందించకపోవడం విచారకరమని ఆందోళన వ్యక్తం చేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

**హసన్పర్తి, సెప్టెంబర్-12(ప్రజాజ్యోతి):** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హసన్పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో మృతుల కుటుంబాలను పరామర్శించారు.తేజస్విని స్కూల్ విద్యార్థి పోలేపల్లె జయంత్ (15) గుండెపోటుతో మృతి చెందగా, ఎమ్మెల్యే నాగరాజు భౌతికదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అదే గ్రామానికి చెందిన కొండ మల్లయ్య, సందేల సుగణ అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం



అందజేశారు.మాజీ సర్పంచ్ చుంచు రవి తండ్రి చుంచు రామచందర్ మృతి చెందగా, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో హసన్పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, 65వ డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, గ్రామ అధ్యక్షుడు శ్రీపాద మల్లేష్, కాంగ్రెస్ నాయకులు మాట్లా విష్ణు, పోలేపాక అశోక్, నందిపాక భాస్కర్, చుంచు రవీందర్, ఆవుల పవన్ కళ్యాణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాదుల పట్ల ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

### మండల వైద్యాదికారి డాక్టర్ గంపల హరిక్రిష్ణ

**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాదికారి డాక్టర్ గంపల హరికృష్ణ తెలిపారు శుక్రవారం మండలంలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల, రామవరం, మొండ్రాయి, గ్రామాలలో నిర్వహించిన వైద్యశిబిరాలను ఆయన పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాల సీజన్ కావటం వలన మండలంలోని అన్ని గ్రామాలలో వైద్యశిభిరాలను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్వహించడం జరుగుతుందినీ, జ్వర పరీక్షలు నిర్వహించి, జ్వరాలు సోకినవారికి అవసరమైన మాత్రలను అందచేస్తున్నామని ఆయన తెలిపారు, ప్రజలు ఆహారాన్ని ఎప్పటికి అప్పుడే వండుకుని తినాలని, త్రాగు నీరు వేడిచేసి, త్రాగాలని ఇంట్లో పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటీంచాలని, దానితోపాటు గ్రామ పరిపాలన అదికారులు, మురికి కాల్వలను, కాళీ ప్రదేశాలో ఉన్న చెత్త చేదారాలను తొలిగించాలని, ప్రస్థంతం మండలం లో డెంగ్యూ, మలేరియా, వ్యాధుల కేసులు నమోదు కాలేదని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రాలకు చెందిన వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## విధుల్లో చేరిన గ్రామ పాలన అధికారులు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 12.:**తెలంగాణ గ్రామ పరిపాలన మరియు అభివృద్ధిని పటిష్టం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది అందులో భాగంగా రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికారులను నియమించింది. శుక్రవారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గ్రామ పాలన అధికారులుగా ఎన్నిక కాబడిన వారు విధుల్లో చేరారు. వారిలో భూపాలపల్లి గ్రామ పరిపాలన అధికారులు దూలం కిరణ్, సాగే రాజశేఖర్, జంగేడు బండి శ్రీనివాస్, కమలాపూర్ సందీప్ తొ పాటుగా 17 మంది విధులకు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా జి .పి .ఓ లు ఎమ్మార్వో ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.



## వరద ఉధృతిలో చిక్కుకున్న ట్రాక్టర్లు

**టేకుమట్లసెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి న్యూస్:**భూపాలపల్లి జిల్లా టేకుమట్లమండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో మానేరు వాగులో శుక్రవారం ఉదయం ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కోసం వెళ్లిన 11 ట్రాక్టర్లు అకస్మాత్తుగా పెరిగిన వరద ప్రవాహంలో చిక్కుకున్నాయి వాగు మధ్యలో ఇసుక నింపుకుంటున్న సమయంలో వాగు ఉప్పొంగి నీటిమట్టం ఒక్కసారిగా పెరగడంతో ట్రాక్టర్లు ఎటు వెళ్లలేని స్థితిలో నిలిచిపోయాయి. ఇసుక నింపుకున్న ఐదు టాక్టర్లు వాగు దాటే ఎందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో వరద ఉధృతి భారీగా పెరగడంతో ట్రాక్టర్లు వాగు మధ్యలో నీటిలో చిక్కుకొని ఎటు వెళ్లలేని స్థితిలో ఉండి బోల్తాపడడంతో డ్రైవర్లు ట్రాక్టర్ పైకి ఎక్కి కూర్చున్నారు అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనాష్టం జరగలేదు.స్థానిక ఎస్సై సుధాకర్ పోలీస్ సిబ్బంది,రెవెన్యూ అధికారులతో కలిసి సహాయక చర్యలు చేపట్టి తాళ్ల సహాయంతో డ్రైవర్లను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.వరద ఉధృతిలో నీట మునిగిపోయిన ట్రాక్టర్ల యజమానులు శ్రీపతి అర్జున్ గౌడ్ రేగొండ మండలం కనపర్తి,పోగు సుమన్ కొడవటంచ,మేకల రవికుమార్ రేగొండ,బండ శ్రీకాంత్ పాణి టేకుమట్ల, పుట్టపాక తిరుపతి నేరేడుపల్లి,నూనె వసంత మంజూర్ నగర్,అజ్మీర కవిత గిద్దముత్తారం,వరద ఉధృతిలో చిక్కుకున్న డ్రైవర్లు ఇండ్ల రాజు కనిపర్తి,జూపాక రఘు రేగొండ,పసరగొండ రాకేష్ కొడవటంచ, మెరుగు అశోక్ సీతారాంపురం.



## స్థానిక సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యేల పనితీరును ప్రజలు ఎండగట్టాలి

### ప్రజా ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారంస్థానిక సమస్యలు పై స్పందించని అధికారులు

### తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ ముగింపు సభకు 17 న ఎం ఏ బేబీ సిపిఎం ప్రధాన కార్యదర్శి రాక

### మోకు కనకా రెడ్డి సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి




**జనగామ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 ( ప్రజాజ్యోతి) :**

ప్రజా సమస్యలను స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు పట్టించుకోవడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జనగామ సిపిఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కనకారెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంతో ఎక్కడి రోడ్లు అక్కడనే గుంతలు గుంతలుగా మారి ప్రజలు అనేకమైన ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. చిన్న పిల్లలు స్కూలుకు పోతున్న సందర్భంలో ప్రమాదాలు అవుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రధానంగా జనగామ నుండి హుస్నాబాద్ వెళ్లే మెయిన్ రోడ్డు పూర్తిగా కొట్టుక పోయిందని, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, బ్రిడ్జిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. గ్రామాలలో వీధిలైట్లు కూడా వేయడం లేదని, ఎందుకు వేయడం లేదు అని అంటే గ్రామపంచాయతీలో కేంద్రం నుండి, రాష్ట్రం నుండి బడ్జెట్ లేవు అని అంటున్నారని, ప్రజలు రాత్రిపూట కుక్కలతో కోతులతో అనేకమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు . జనగామ జిల్లా కేంద్రంలో అవినీతితో అధికారులు ఉంటున్నారని, ఉద్యోగాలలో సమయపాలన లేకుండా ఉంటున్నారని, ప్రధానంగా చంపక్ హిల్స్ హాస్పిటల్, ఏరియా హాస్పిటల్ లో డాక్టర్లు ప్రైవేటు హాస్పటల్ పెట్టుకుని ప్రజలకు సేవలు అందించకుండా ఎక్కువ వాళ్ళ హాస్పిటల్ లోనే సమయానికి వచ్చి గవర్నమెంట్ హాస్పిటల్ లో హాజరు వేసుకొని పోతున్నటువంటిది ఉన్నారు కాబట్టి ఎమ్మెల్యేలు ఎంపీలు కలెక్టర్ స్పందించి అధికారుల సమయపాలన చూస్తూ ప్రజలకు పాలన అందించాలని అన్నారు. జనగామ పట్టణంలో గ్రామాలలో పారిశుధ్యం అనేది లేదని, వర్షాకాలం దోమల ద్వారా డెంగ్యూ జ్వరాలు, ప్రభలుతున్నాయని గతంలో వర్షాకాలం రాగానే గ్రామాలలో పట్టణ వార్డులలో బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ ఫాగ్ స్ప్రేస్తో దోమలను నివారించేవారని, మున్సిపల్ యంత్రాంగం జనగామ పట్టణంలో యంత్రాల కొనుక్కోస్తున్నారు కానీ ఎక్కడ చేయడం లేదు బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని పారిశుధ్యమంతా అస్తవ్యస్తంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా మున్సిపాలిటీలో కుక్కలను, కోతులను నివారించడంలో పూర్తిగా మున్సిపల్ కమిషనర్ విఫలమయ్యారు అని అన్నారు. జనగామ పట్టణంలో కుక్కలు, కోతులు స్కూల్ల దగ్గర పిల్లలను కరుస్తూ ఉన్నాయని, అధికారులు పట్టించుకోవడం లేదని, ఇందిరమ్మ ఇండ్లు అని పేద ప్రజలకు ఇస్తామని గొప్పలు చెప్తున్నారు కానీ వార్డు ఆఫీసర్లు ఇండ్లు ఉన్నవారికి మళ్ళీ ఇండ్లు ఇచ్చారని, ఇదేనా ఇందిరమ్మ రాజ్యము అని ప్రశ్నించారు. జనగాం పట్టణంలో డబల్ ఫ్లోర్ బిల్డింగ్ ఉన్న వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడంలో వార్డ్ ఆఫీసర్ల ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇందిరమ్మ ఇండ్లు జనగామ పట్టణంలో పూర్తిగా పేదవారికి ఇవ్వాలి తప్ప ఇల్లు ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వొద్దని అన్నారు. ప్లాటు లేని వారికి కూడా ఇండ్ల కోసం స్థలాన్ని కేటాయించి వారికి కూడా ఇండ్లు ఇవ్వాలని అన్నారు. భర్త చనిపోయిన వారు ఈ 12 సంవత్సరాల కాలంలో చాలామంది పెన్షన్ కోసం అప్లై చేసుకున్నారని, వీరితోపాటు వృద్ధాప్య, చేనేత, బీడీ, వికలాంగులుపెన్షన్ కోసం మీసేవ చుట్టూ, కలెక్టర్ కార్యాలయం చుట్టూ చెప్పులు అడిగేలా తిరుగుతున్న పట్టించుకోవడం లేదని, అప్లై చేసుకోవటం తప్ప పెన్షన్ వచ్చేటువంటి పాపాన లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెన్షన్లు మంజూరు చేయాలని అన్నారు. పట్టణంలో హైదరాబాదు రోడ్డు పెద్ద డ్రైనేజీ నత్త నడకన నడుస్తోందని, వర్షాకాలం కాబట్టి ప్రజలు రాత్రి వర్షానికి నడుము లోతు నీళ్లు వచ్చి ఇబ్బందులు పడుతున్నారనిఅన్నారు నేషనల్ హైవే సిద్దిపేట రోడ్డు ఎటువంటి హెచ్చరిక బోర్డు లేకుండా రోడ్డు మీద పనిచేస్తున్నారని, దీనివల్ల వర్షానికి రోడ్డు మొత్తం బ్లాక్ అయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు అని అన్నారు. వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ జనగామ పట్టణ బహిరంగ సభకు వస్తున్నారని, జనగామ జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ప్రజా సమస్యలపై సిపిఎం భవిష్యత్తు వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వానికి పుచ్చుకొని ప్రజా ఉద్యమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్రి అహల్య, రాపర్తి రాజు, సింగారపు రమేష్, బొట్ల శేఖర్, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజేందర్, భూక్య చందు నాయక్, బెల్లంకొండ వెంకటేష్, మునిగాల రమేష్, కొడెపాక యాకయ్య, బిట్ల గణేష్, బోడ నరేందర్, మాచర్ల సారయ్య, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం, బోట్ల శ్రావణ్ ,పల్లెర్ల లలిత ,బండ సౌందర్య సుధాకర్, పోతులూరి కనకాచారి, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపల్లి గ్రామంలో బేయర్ కంపెనీ వారి రైతు అవగాహన సదస్సు నిర్వహణ

**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 12:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉమ్మడి రేగొండ మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో బేయర్ కంపెనీ వారు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.జగ్గయ్యపల్లి-రామ గుండాలపల్లి రోడ్డు లో గల రైతు ముడుపు చేన్నపరెడ్డి వరి పొలంలో బికోట గుళికల గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బేయర్ కంపెనీ సూపర్వైజర్ పిల్లల శివ సాయి పాల్గొని రైతులకు బేయేర్ కంపెనీ యొక్క నూతన ఉత్పాదన అయినా బికోటా గుళికల గురించి వివరించి,రైతులు వారి పొలాలలో ఈ గుళికలను వాడి మొగి పురుగును వరిలో పూర్తిగా అరికట్టవచ్చుని,తద్వారా తమ ఉత్పాదకతను వాడి ఐదు నుంచి ఆరు సంచుల ధాన్యాన్ని ఎక్కువగా పొందవచ్చని అన్నారు.అలాగే బేయెర్ కంపెనీ యొక్క లెసెంట,వయాగో మందుల యొక్క పనితీరును రైతులకు ఆయన వివరించారు.రైతులు బేయర్ కంపెనీ యొక్క మందులను వాడి




ఆర్థికంగా మెరుగుపడవచ్చని అన్నారు.అలాగే రైతులు మందులు పిచికారి చేసేటప్పుడు తప్పనిసరిగా చేతులకు గ్లౌజులు,ముఖానికి మాస్కులు ధరించి గాలి దిశను బట్టి మందులను పిచికారి చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు తమ సందేహాలను ఆయనతో పంచుకొని తగు సూచనలతో పాటు సలహాలను పొందారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్,ఫీల్డ్ ఆఫీసర్ అన్నారపు రమణారెడ్డి,జగ్గయ్యపల్లి, రామగుండలపల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఎరుకల కులస్తులకు ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి**

**ఎరుకల కులస్తులకు అందని ఎస్టి కార్పొరేషన్ నిధులు**



**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 12:** రాష్ట్రంలో వెనుకబడిన కులాల్లో అత్యంత వెనుకబడిన ఎరుకల కులస్తులకు ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటుచేసి ప్రభుత్వం ఆదుకోవాలని ఎరుకల హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి కోరారు.ప్రభుత్వాల నుంచి ఎస్టి కులాలకు కార్పొరేషన్ ద్వారా ఎలాంటి తోడ్పాటు అందక మరి ఎంతో పడిపోతున్న ఎరుకలను ప్రభుత్వాలు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా నిధులను అందించి వెనుకబడిన వారిని ప్రోత్సహించి అభివృద్ధి పరచాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మేరకు ఉమ్మడి రేగొండ మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో దుగ్యాల స్వామి మాట్లాడుతూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఎస్టి కార్పొరేషన్ నిధులు మా ఎరుకల కులస్తులకు అందదం లేదని,మాకు రావాల్సిన వాటా మాదాకా రావడం లేదని స్వామి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పిన విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మా ఎరుకల కులస్తులను గుర్తించి ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ అమలు చేసి 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని గుర్తు చేశారు.ఈ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో మా ఎరుకల కులస్తుల వాటా కూడా ఉందన్న విషయం పాలకులు గుర్తించుకోవాలని,అంతేకాకుండా ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ కూడా మా ఎరుకల కులస్తుల బ్రతుకులు మాత్రం మారట్లేదని స్వామి విచారం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మా ఎరుకల కులస్తులకు రిజర్వేషన్ అవకాశం కల్పించాలని కోరుకుంటూ,అలాగే మా జాతి వృత్తి పరంగా ఆర్థిక పరంగా ఉద్యోగ పరంగా మా జాతి బల పడే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం భూపాలపల్లి జిల్లా కమిటీ తరుపున కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కూరకుల చిన్న మల్లయ్య,రేగొండ మండల అధ్యక్షులు దేవరకొండ సారంగం,గణపురం మండల అధ్యక్షులు కేంభర్తి సదయ్య,గోరుకొతపల్లీ మండల అధ్యక్షులు పాలకుర్తి సమ్మయ్య, తదితర జిల్లా నాయకులు,మండల నాయకులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బోధన అభ్యసన సామాగ్రి కృత్యమేళ.

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్12:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి బోధనాభ్యాసన సామగ్రి కృత్యమేళ స్థానిక ఆశ్రమ పాఠశాలలో క్వాలిటీ కోఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించనైనది. జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన 107 ప్రదర్శనలను ఉపాధ్యాయులు ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ హాజరై మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలలో విద్యార్థులు క్రియాశీలకంగా పాల్గొని, అర్థం చేసుకుని, నేర్చుకోవడానికి కృత్యాధార బోధన పద్ధతిని ఉపయోగపడుతుందని, దీనికి సహాయంగా పోస్టర్లు, మ్యాపులు, చిన్న ప్రయోగాలు, నమూనాలు, కరపత్రాలు, నివేదికలు, పాఠ్యపుస్తకాలు వంటి బోధనోపకరణాలను ఉపయోగించాలని, ఈ పద్ధతి విద్యార్థులలో ఆనందాన్ని పెంచుతుంది మరియు జ్ఞానాన్ని సమర్థవంతంగా అందిస్తుందని అన్నారు. అనంతరం రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎనిమిది ప్రాజెక్టుల ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. తెలుగు విభాగంలో బి కవిత ఎంపీపీ ఎస్ రామారావు పల్లి, వి స్వప్న ఎంపీపీ ఎస్ కృష్ణ కాలనీ, ఆంగ్లంలో ఏ శ్రీమతి ఎంపీ యుపిఎస్ ములకలపల్లి, వి రజిత ఎంపీపీ ఎస్ వెలిశాల, గణితంలో తొటం స్వామి ఎంపీపీ ఎస్ జంగేడు, ఏ. నాగరాణి ఎంపీ యుపిఎస్ చింతలపల్లి, పరిసరాల విజ్ఞానం లో ఎం శ్రావణి ఎంపీ యుపిఎస్ కాసింపల్లి,




ఏ రిబిక ఎంపీపీ ఎస్ జంగిడిపల్లి, ఈ 8 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, సి ఎం ఓ సామల రమేష్ , ఏఎస్ఓ రామకృష్ణ వివిధ మండలాల మండల విద్యాశాఖ అధికారులు, డిసిఇబి సహాయక కార్యదర్శి చల్ల కిషన్ రెడ్డి, వివిధ కమిటీలకు చెందిన ఉపాధ్యాయులు కుసుమ కృష్ణమోహన్, ఎంఎ రషీద్ జె భజన్ నాయక్, ఎం రఘునందన్, వి ఈశ్వర చారి, వి ప్రవంతి, ఎన్ స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి. సెకండ్ ఎస్ఐ షా ఖాన్.

**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి సెప్టెంబర్ 12:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ని కోర్టు పరిధిలో నేడు (శనివారం) జరిగే లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గోరి కొత్తపల్లి పోలీస్ స్టేషన్ సెకండ్ ఎస్ఐ మహమ్మద్ షా ఖాన్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశం మేరకు గోరి కొత్తపల్లి ఎస్సై దివ్య ఆదేశాలతో సెకండ్ ఎస్ఐ షా ఖాన్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో శుక్రవారం లోక్ అదాలత్ పై జగ్గయ్యపేట గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ప్రజలు చిన్నచిన్న సమస్యలతో న్యాయస్థానంలో కేసుల పరిష్కారం కోసం తిరుగుతున్న వారి సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే లోక్ అదాలత్ ను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని ఎస్ఐ సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేసేలా కోర్టు వెలుపల ప్రజల సమక్షంలో సామరస్యంగా పరిష్కరించడం లోక్ అదాలత్ యొక్క లక్ష్యం అని, కోర్టుల సమయం ఆదావుతున్న నేపథ్యంలో ప్రజలు, కక్ష దారులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా




యువత పార్టీ నాయకులు అవగాహన కల్పించాలని ఎస్సై షా ఖాన్ సూచించారు.ఈ అవగాహన సదస్సులో పోలీస్ సిబ్బంది కిరణ్ సింగ్, నాయకులు ముదుపు అశోక్ రెడ్డి,మాజీ సర్పంచ్ అమ్ముల రాజయ్య, జిపు డ్రైవర్ రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాత్రి కురిసిన భారీ వర్షాలకు డ్రైనేజీలో ఇరుక్కున్న లారీ



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వరంగల్ నుండి వస్తున్నటువంటి లారీ సరియైన దారి సూచికలు చూపించే సైన్ బోర్డ్స్ లేని కారణంగా వర్షంలో ప్రయాణిస్తూ రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీ గుంతలో ఇరుక్కున్నది ట్రాఫిక్కు అంతరాయం కలిగి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రజలు రోడ్డు విస్తరణలో భాగంగా సైన్ బోర్డ్స్ లేని కారణంగా దారి సరిగా తెలియక వాహనదారుడు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు సంబంధిత అధికారులు త్వరగా చర్యలు తీసుకొని సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసి వాహనదారులకు సహకరించగలరని మనవి చేస్తున్నారు.

# ఘనంగా బొడ్డెమ్మ పండుగ వేడుకలు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయం ( పంచ కూట శివాలయం) లో శుక్రవారం బొడ్డెమ్మ పండుగ ఘనంగా ప్రారంభం చేశారు. మహిళలు మంగళ హారతులతో బొడ్డెమ్మ ను నిలిపి పాటలు పాడుతూ ఆడిపాడారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంజీఎం హైస్కూల్ విద్యార్థులు ఎస్ జి ఎఫ్ ఐ నందు జోనల్ స్థాయికి ఎంపిక



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్12:** గణపురం జిల్లా,గ్రామీణ స్థాయి విద్యార్థిని, విద్యార్థుల్లో దాగిన క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 11 వ తేదీన మండల స్థాయిలో జరిగిన అండర్ 14 ఖో ఖో,కబడ్డీ మరియు అండర్ 17 ఖో ఖో, కబడ్డీ విభాగాలలో చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ విద్యార్థిని ,విద్యార్థులు 09 మంది ఎంపికయ్యారు. జోనల్ స్థాయికి ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను అంతేకాకుండా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కబడ్డీ జిల్లా బెస్ట్ రిఫరర్ గా కన్నం రమేష్ ఎన్నికైనందుకు పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ అభినందించి, విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి,సిలువేరు శ్రీనివాస్,ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోపాల్పూర్ తాళ్లవాగు బీభత్సవం

**ధైర్య సాహసాలతో గాజుల రాకేష్ ప్రాణం కాపాడిన సీఐ పులి రమేష్,ఎస్ఐ ప్రవీణ్ కుమార్.**



ఎల్కతుర్తి సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):
ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామానికి చెందిన వ్యక్తి గాజుల రాకేష్ సుమారు 38 సంవత్సరాలు హుజురాబాద్ మౌంటసరి స్కూల్లో పనిచేస్తున్నాడు సుమారు రాత్రి తెల్లవారుజామున 3.30గం ప్రాంతంలో పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గోపాల్పూర్ తాళ్లవాగు బీభత్సంగా ప్రవహిస్తుండగా దాన్ని దాటి ఇంటికి చేరాలి అని ఆలోచనతో ప్రయత్నించి మూడో పిల్లర్ దాకా వెళ్ళాడు. ఆ వేగానికి తట్టుకోలేక బ్రిడ్జిపై పిల్లర్లు పట్టుకొని అరుపులు కేకలు వెయ్య సాగాడు అటునుండి అరుపులు వినిపిస్తున్నాయని గమనించిన గోపాల్ పూర్ కు చెందిన గ్రామస్తులు బోయినపల్లి కిషన్ రావు అనే వ్యక్తి గమనించి వెంటనే ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ 100 కు డయల్ చేశాడు. వెంటనే స్పందించిన సీఐ,ఎస్ఐ వెంటనే స్పందించి ఆ రాత్రి భారీ వర్షంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అతన్ని కాపాడి ఒడ్డుకు చేర్చారు. రాకేష్ వారికి ధన్యవాదాలు తెలిపారు. చెప్పగానే స్పందించి వ్యక్తిని కాపాడినందుకు గ్రామస్తులు ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్ బక్కయ్య, వికిల్, రాజులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సబ్సిడీ చేప పిల్లల రాకపోవడంపై ప్రభుత్వం పట్ల అసంతృప్తి

**ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్.**

గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్12:రాష్ట్రము అంతటా చెరువులు కుంటలు రిజర్వాయిర్ ప్రాజెక్ట్ లు నిండు కుండల ఉండి మత్తళ్ళు దునుకుతుంటే ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ చేప పిల్లలు రాక చేపల వృత్తే జీవనధారంగా కొన్ని లక్షల మంది మత్స్య కారులు ప్రభుత్వం వైపు చూస్తున్నారు ఎన్నికలముందు వారు ఇచ్చిన హామీలు నమ్మి ప్రతి మత్స్య కుటుంబం కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా బ్రతుకులు మారుతాయి అని ఒక్కవైపుగా మద్దతూ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గెలుపులో భాగస్వామ్యం అయినా మాట అందరికి తెలిసిందే. కానీ గత సంవత్సరం అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కయి నాసి రకం చేప పిల్లలు పోయాడంతో పాటు కేటాయించిన చేప పిల్లలు పోయాక దొంగ లెక్కలు చూపి మత్స్యకారులను దగాచేసినారు ఈ సంవత్సరం జులై మాసం లొ పొసే సబ్సిడీ పిల్లలు సెప్టెంబర్ మాసం వచ్చినప్పటికి ప్రభుత్వం ఇవ్వకపోవడం మత్స్యకారులు ప్రభుత్వం పై కన్నెర్ర చేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలపడం జరిగింది.. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి జీవనధారం కోల్పోయిన మత్స్య కారులకు భృతి కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## నేడు విద్యుత్ అంతరాయము

గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్12:
గణపురం మండలం లో వివిధ సబ్ స్టేషన్ లలో రెండవ శనివారం 33/11కేవీ గణపురం చెల్పూర్ కొండాపూర్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమత్తులు జరుగుతున్నాయి, కావున అట్టి సబ్ స్టేషన్ పరిధి లోని విద్యుత్ వినియోగ దారులకు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది, కావున వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ వెంకటరమణ తెలిపారు.

## ఎల్కతుర్తి పోలీస్ ఏఎస్ఐ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

ఎల్కతుర్తి సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):
ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామ పరిధిలోని పెట్రోల్ పంప్ సమీపంలో ఎల్కతుర్తి పోలీస్ ఏఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన వాహన పత్రాలు లేని వాహనదారులకు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేసి వాహనదారులు తగు పత్రాలు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తద్వారా వాహన ప్రమాదాలు జరగకుండా నివారించ వచ్చని వాహనదారులు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకునేందుకు రోడ్డు భద్రత సూచనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరేందుకు అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆదివాసీ కోయ సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం సమ్మక్క సారలమ్మ గద్దెలను అభివృద్ధి చేస్తాం

- **మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సుస్పష్టం**
- **మేడారం జాతర అభివృద్ధిపై మంత్రుల రివ్యూ సమావేశం**
- **సమగ్రంగా సమీక్షించి... సూచనలు అందజేసిన మంత్రులు**

వరంగల్, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):
ఆసియా ఖండంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన సమ్మక్క, సారలమ్మ జాతరను మరింత విస్తృతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందు కదులుతుంది. ఆదివాసీ కోయ సంస్కృతి సంప్రదాయాలు, మనోభావాలకు అనుగుణంగా ఆధునీకరణను చేపడుతున్నామని రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఆధునీకరణకు సంబంధించిన మాస్టర్ ప్లాను పై శుక్రవారం సచివాలయంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారిక కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్.సి. అభివృద్ధి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్ సమీక్షించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధునీకరణ పనులకు తుది ఆమోదం తెలిపిన తరువాత తక్షణమే పనులు ప్రారంభించి వంద రోజుల్లో పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు మంత్రులు సూచించారు. భక్తులకు మరింత సౌకర్యవంతముగా ఉండేలా చేపట్టే ఆధునీకరణ పనుల్లో గిరిజనుల సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని ఆదేశించారు.



పనుల్లో ఆదివాసీ కోయ సాంప్రదాయం స్పష్టంగా కనిపించాలని... అందుకు సంబంధించిన విషయ%శీ%లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇవ్వటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారని గుర్తు చేశారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేజీవిబి జూనియర్ కళాశాల భవనాన్ని ప్రారంభించిన ఐటి మంత్రి శ్రీధర్ బాబు

మహాముత్తారం,సెప్టెంబర్ 12. ప్రజాజ్యోతి :
మండలంలో 2 కోట్ల 30 లక్షలతో నిర్మించిన కేజీవిబి జూనియర్ కళాశాల భవనాన్ని శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు.మండలంలోని వివిధ గ్రామాల్లో 70 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారులు, 72 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడి భవనాలు, 7 గ్రామ పంచాయతీల్లో 1 కోటి 40 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూటీచర్ల నియామకం చేపట్టి ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న పదోన్నతులు కల్పించాం.కాస్మొటిక్ ఛార్జీలు, డైట్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన విద్య ,భోజనం అందిస్తున్నామని తెలిపారు.విద్యార్థులు బాగా చదివి తమ కాళ్ళ పై తాము నిలబడాలన్నది ప్రభుత్వ సంకల్పమని వివరించారు.నేను ఇంగ్లీష్ లో చదివానునాలాగే నా నియోజక వర్గం విద్యార్థులు ఇంగ్లీష్ లో చదవాలని బాలికల విద్యకు ఇబ్బంది కలగకూడదని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో మన ప్రాంతానికి పెద్ద ఎత్తున కెజిబివి పాఠశాలలు, మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.విద్యార్థులు ఒక ప్లాన్ ప్రకారం ప్రతి రోజు ఏదో ఒక పుస్తకం ఖచ్చితంగా చదవాలని, చదివిన చదువు తప్పక ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగ పడుతుందన్నారు.గ్రామంలో ఒక్కరు చదువుకున్న వారు మాత్రమే కాకుండా మొత్తం గ్రామమే బాగుపడుతుందని





తెలిపారు.పదవతరగతి పరీక్షలలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి.కెజిబివిలో 10 వతరగతి విద్యార్థులకు టి ఫైబర్ ద్వారా ఏ.ఐ ల్యాబ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు చక్కగా చదువుకుని గొప్ప స్థాయికి ఎదిగి మీ గ్రామానికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది విద్యార్థులు చక్కగా చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలి.ఈకార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఈ.జి.ఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కోట రాజా బాపు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతగాని నిర్మల సమ్మయ్య జిల్లా అధికారులు మండల అధికారులు ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీడీఓ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.